WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epapertelugujyothidaily.com

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 51 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శుక్రవారం 26 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506


# నేను గుంపు మేస్త్రీనే
# ఈ గుంపంతా నాదే




- ఉద్యోగులు, పెన్షనర్ల ప్రమాద బీమా పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం
- 16 బ్యాంకులతో ప్రమాద బీమా ఒప్పందాలు
- తాను గుంపుమేస్త్రీనేనని, అలా చాలామంది అవహేళన చేశారని రేవంత్ వెల్లడి
- ఉద్యోగులకు ప్రమాద బీమాను మొదట సింగరేణిలో ప్రారంభించాం
- సింగరేణిలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఇప్పటికే రూ.కోటి చొప్పున చెక్కులు అందజేశాం

హైదరాబాద్

ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపడంలో కృషి చేస్తున్న ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్?లోని రవీంద్ర భారతిలో ఉద్యోగులు, పెన్షనర్ల ప్రమాద బీమా పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రేవంత్ రెడ్డి సమక్షంలో 16 బ్యాంకులతో - మిగతా3లో




## యువతకు క్షమాపణ చెప్పి వెంటనే రాజీనామా చేయాలి

- ధర్మేంద్ర ప్రధాన్‌పై రాహుల్ గాంధీ విమర్శలు
- కేంద్ర ప్రభుత్వ తీరుపై రాహుల్ గాంధీ మండిపాటు
- ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి బదులుగా విమర్శిస్తోందని ఆరోపణ
- విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను ఎప్పటికీ గళం విప్పుతూనే ఉంటానన్న ప్రతిపక్షనేత




## మీరు ఇవ్వరు విద్యార్థుల నుంచి వసూలు చేసుకోనివ్వరా

- హైకోర్టులో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు స్వల్ప ఊరట
- ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని నిబంధనలపై హైకోర్టు స్టే
- వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్

తెలంగాణ హైకోర్టులో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు స్వల్ప ఊరట లభించింది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని నిబంధనలపై హైకోర్టు స్టే విధించింది. విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయవద్దని - మిగతా3లో



## అంతర్జాతీయ విమానాల్లో 'హబ్ అండ్ స్పోక్' మోడల్

- ప్రపంచ అవకాశాలకు భారత్ మరింత చేరువ : మోదీ
- వారణాసి నుంచి తొలి 'హబ్ అండ్ స్పోక్' విమాన సేవలకు శ్రీకారం
- ఆరు వారాల్లో మరో ఆరు నగరాలకు సేవల విస్తరణ
- వాణిజ్యం, పర్యాటకం, పెట్టుబడులకు కొత్త అవకాశాలు వస్తాయన్న ప్రధాని

## పాస్‌పోర్ట్‌ను ఎప్పుడూ పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించలేదు

- వివాదం వేళ కేంద్రం క్లారిటీ
- పాస్‌పోర్ట్ ఒక ప్రయాణ పత్రం మాత్రమేనని, దాన్ని పౌరసత్వానికి ప్రూఫ్‌గా పరిగణించలేమన్న ఎంఈఏ అధికారి
- ఈ వ్యాఖ్యలపై భగ్గుమన్న విపక్ష నేతలు.. తాజాగా వివరణ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం




## కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు



- గ్రామీణ, మండల స్థాయి జర్నలిస్టులకు కనీస గౌరవం కూడా లేదన్న కేటీఆర్
- జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్
- ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని వ్యాఖ్య

హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ, మండల స్థాయి జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి కనీస గుర్తింపు, గౌరవం లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల హెల్త్ కార్డ్స్, ఇళ్ల స్థలాలు, అర్హులైన విలేకరులందరికీ కొత్త అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని - మిగతా3లో



## చైనా లక్ష్యంగా భారత్ కొత్త వ్యూహం

- దూరం నుంచే దెబ్బ
- చైనాను దృష్టిలో పెట్టుకుని రక్షణ వ్యూహాలు రూపొందిస్తున్న భారత్
- దీర్ఘశ్రేణి క్షిపణుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- భారత్ వద్ద 24 అగ్ని-5 క్షిపణులు ఉన్నట్లు SIPRI అంచనా
- అగ్ని-5 పరిధి సుమారు 5,000 కిలోమీటర్లు
- దేశీయ రక్షణ ఉత్పత్తి రూ.1.78 లక్షల కోట్లకు పెరుగుదల
- డ్రోన్లు, సైబర్ యుద్ధ సామర్థ్యాలపై భారత్ ఫోకస్

## వెనిజులాలో భూకంప విలయం..

- 164 మంది మృతి.. 971 మందికి పైగా గాయాలు
- 7.2, 7.5 తీవ్రతలతో వరుస ప్రకంపనలు
- లా గ్వైరా ప్రాంతంలో భారీ విధ్వంసం
- అనేక భవనాలు కూలిపోవడంతో సహాయక చర్యలు
- ప్రధాన విమానాశ్రయం, మెట్రో సేవలకు అంతరాయం
- పలు దేశాల నుంచి సహాయక బృందాల రాక



# మూడు రాష్ట్రాల రైతులకు కొత్త ఆశ

- తుంగభద్ర వద్ద రేవంత్ కీలక సందేశం
- తుంగభద్ర నూతన క్రస్ట్ గేట్ల ప్రారంభం
- చరిత్రలో నిలిచే ఘట్టమన్న రేవంత్
- మూడు రాష్ట్రాల రైతులకు ప్రయోజనమని స్పష్టీకరణ
- జల వివాదాలకు పరిష్కారం కావాలని ఆకాంక్ష
- కృష్ణా-గోదావరి సమస్యల పరిష్కారమవుతాయని ఆశాభావం
- రాజోలిబండకు కేటాయించిన 15 టీఎంసీల్లో మేం నాలుగైదు టీఎంసీలే వాడుకుంటున్నాం



హైదరాబాద్

తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోందని చెప్పారు. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలను తుంగభద్ర తీరుస్తుందన్న ఆయన తక్కువ మాట్లాడి ఎక్కువ పనులు చేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత అని అన్నారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఉన్న నీటి సమస్యలకు - మిగతా3లో



## రష్యాకు భారత పెట్రోల్..

- ఉక్రెయిన్ దాడుల ప్రభావం!
- ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో దెబ్బతిన్న రష్యా రిఫైనరీలు
- భారత్ నుంచి పెట్రోల్ దిగుమతులకు రష్యా ప్రణాళిక
- దిగుమతి కంపెనీలకు సబ్సిడీల ప్రతిపాదన
- జూన్ 2026లో భారత్ రష్యా చమురు కొనుగోలు రికార్డు స్థాయికి
- రష్యాలో రోజుకు 25 వేల టన్నుల పెట్రోల్ కొరత
- ఇంధన ధరలు భారీగా పెరుగుతున్న పరిస్థితి

# మంచానికే పరిమితమైన యువకునికి మాజీ మంత్రి హరీష్ రావు దాతృత్వం.

తండ్రి కూలి పని తల్లి బీడీలు చేస్తూ జీవనం సాగిస్తున్న కుటుంబానికి పెద్దన్న అయినా హరీష్ రావు.
ప్రమాదవశాత్తు కాలు విరిగిన యువకునికి రూ, 5. లక్షలతో కృత్రిమ కాలు అందించి కుటుంబానికి ఆర్థిక భరోసానిచ్చిన హరీష్ రావు.

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 25 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

పెద్ద కోడూరు గ్రామానికి చెందిన యువకుడు రంజిత్ కు కృత్రిమ కాలు ఇచ్చి మరోసారి మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు. చిన్న కోడూరు మండలం, పెద్ద కోడూరు గ్రామానికి చెందిన వర్కులు మల్లేశం సాలవ్వ దంపతుల కుమారుడు 20 ఏళ్ల యువకుడు రంజిత్ కు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి కాలు విరిగింది. చేతికి వచ్చే కొడుకు మంచానికే పరిమితం అయ్యాడని తల్లి తండ్రులు, నేను ఇక నా ఫ్రెండ్స్ తో కలిసి పోలేను నేను చదువులు చదువుకోలేను నాకు కాలు అడ్డంకి అనే ఆవేదనతో రంజిత్ బాధపడుతూ, తల్లిదండ్రులకు ఆసరా అవుతాడు అనుకునే సమయంలో కాలు విరిగింది. కృత్రిమ కాలు తప్పితే ఎలాంటి దారి లేదు అని కృత్రిమ కాలు పెట్టుకుందాం అనే ఆలోచన సిద్దిపేటలో తెలిసిన డాక్టర్ని కన్సల్ట్ అయ్యారు అక్కడ రూపాయలు 8, లక్షలు అవుతాయని వారు చెప్పడంతో అన్ని డబ్బులు మా వద్ద లేవు తండ్రి కూలి పని తల్లి బీడీలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు అంతా ఆర్థిక స్థూపతా అంత లేదు అని ఆందోళన చెందారు. ఆ సమయంలో హరీష్ రావు ను కలవాలి





మాకు సహాయం కావాలి అని స్థానిక సర్పంచ్ సామల సునీత మధుని కలిసి హరీష్ రావు దగ్గరికి వచ్చారు. జరిగిన ప్రమాదం గురించి చెబుతూ కృత్రిమ కాలు తప్ప వేరే దారి లేదు అని హరీష్ రావుకు వివరించారు. కానీ అన్ని డబ్బులు మా వద్ద లేవని ఆర్థిక భారం అవుతుందని చెప్పారు. అందుకు హరీష్ రావు నేను ఉన్న మీకు ఆందోళన చెందకండి నేను అండగా ఉంటానని ఎన్ని డబ్బులు కానీ కృత్రిమ కాలు ఇప్పించే బాధ్యత నాదే అని మాట ఇచ్చాడు. ఆ యువకునికి భరోసా కల్పించాడు కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. మాట ఇచ్చాడు ఇచ్చిన మాటకు కృత్రిమ కాలును అందజేశారు. రూపాయలు 5 లక్షల తో యువకునికి కృత్రిమ కాలు ఇప్పించిన హరీష్ రావు. హరీష్ రావు దగ్గరికి పోతే సాయం అవుతుందని నేను కాళ్ళ మీద నిలబడతానే యువకుని నమ్మకం, మా కొడుకు మళ్లీ కొత్త జీవితం ప్రారంభిస్తాడని తల్లిదండ్రుల విశ్వాసం హరీష్ రావు నిలబెట్టాడు. మా ఆర్థిక పరిస్థితి బాగాలేదు చేతికంద కొరకు మంచానికి పరిమితం అయ్యాడని వారి ఆవేదనతో చెల్లించిన హరీష్ రావు గారు ఇచ్చిన మాట ప్రకారం 15 రోజుల్లో కృత్రిమ కాలును తెప్పించాడు. దాదాపు రూపాలు 5 లక్షల విలువగల కృత్రిమ కాలును సిద్దిపేట క్యాంప్ కాలనీలో పిలిపించుకొని వారికి అందజేసి మరోసారి గొప్ప దాతృత్వాన్ని మానవత్వాన్ని చాటుకున్నారు. కొత్త జీవితం ఇచ్చిన హరీష్ రావు. మా నాన్న కూలి పని చేస్తాడు ,మా అమ్మ బీడీలు చేస్తూ నన్ను చదివిస్తారు. అలాంటి నాకు ఇలా అయింది నేను మంచానికే ఇంటికి పరిమితం అవుతానా అనే ఆందోళన, బాధ నాలో ఉండే అలాంటి ఆందోళన నుండి నాకు హరీష్ అన్న కొత్త జీవితాన్ని ఇచ్చాడు. హరీష్ అన్నకు జీవితం అంతా రుణపడి ఉంటారని యువకుడు రంజిత్ తన మాటల్లో చెప్పాడు.

ఈ సందర్భంగా హరీష్ రావు కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తల్లిదండ్రులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలందరూ SIR. లో తప్పక పాల్గొనండి.







టి జి ఐ ఐ సి చైర్పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి పిలుపు.
ఎద్దు మైలారంలో సర్ ప్రక్రియను పరిశీలించిన తూర్పు నిర్మల జగ్గారెడ్డి.

తెలుగు జ్యోతి న్యూస్ 25 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

ప్రజలందరూ సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని పేజీఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కంది మండలం ఎద్దు మైలారం గ్రామంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ సర్ ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఇదే తొలిసారి కాదని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇది ఎనిమిదో సారి జరుగుతున్న సవరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం చర్యల ఆంజనేయులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగులయ్య, ఎద్దు మైలారం సర్పంచ్ మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు, డీ నాగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ( పి ఎం కె ),వైస్ చైర్మన్ పట్నం రవితేజ.



తెలుగు జ్యోతి న్యూస్ 25 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

కొండాపూర్ మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి నాగయ్య కుమారుడు దొబ్బల క్రాంతి కిరణ్ అకస్మాత్తుగా నిన్న స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న పట్నం రవితేజ బి ఆర్ ఎస్ యువ నాయకులు( పి ఎం కె ఫౌండేషన్) వైస్ చైర్మన్, పి ఎం కె సభ్యులతో కలిసి కొండాపూర్ డి నాగయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. స్వర్గస్తులైన డి క్రాంతి కుమార్ మాకు మంచి స్నేహితుడని అలాంటివారిని కోల్పోవడం చాలా బాధాకరమన్నాడు. తీవ్ర బాధలో ఉన్న నాగయ్యను ఓదారుస్తూ ధైర్యంగా ఉండాలని బాధను తట్టు కునేల మనో ధైర్యం ప్రసాదించాలని భగవంతుని కోరినారు. పట్నం రవితేజ తో పాటు పీఎంకే సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదలను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేశ్ పాండే.





తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 25 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని సంగారెడ్డి పట్టణం, సదాశిపేట పట్టణం, కొండాపూర్ మండలం ,కంది మండలాల్లో జరిగిన పాలు వివాహ శుభకార్య వేదికల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరైన దేశ్ పాండే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అలాగే వివాహ వేడుకలకు విచ్చేసిన బంధుమిత్రుల తో కలిసి యోగక్షేమాలు తెలుసుకొని ముచ్చటించారు. ఈ వివాహ వేడుకల్లో స్థానికులు పలువురు పార్టీ నాయకులు ,కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## జులై 7న ఘనంగా ఎంఆర్పిఎస్ జెండాని ఎగరవేయాలి.







పెద్ద గీత మాదిగ ఎం ఎం ఎస్ రాష్ట్ర నాయకులు.
ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఎన్ ప్రవీణ్ కుమార్ మాదిగ.

తెలుగు జ్యోతి న్యూస్ 24 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, కంది మండలం జుల్కల్ గ్రామం (గో టు విలేజ్) కార్యక్రమం నిర్వహించారు. మాదిగ సమాజ అభివృద్ధికి విద్య ప్రధాన కారణం, విద్దే బలం అనే లక్ష్యంతో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో జుల్కల్ గ్రామంలో ( గో టు విలేజ్) కార్యక్రమం నిర్వహించబడింది. ఎం ఆర్ పి ఎస్వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు, గో టు విలేజ్ కార్యక్రమం పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి హాజరై యువతకు దిశా నిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ మాదిగ సమాజ భవిష్యత్తు విద్యుత్ తోనే మారుతుంది అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇప్పటినుంచి పాఠశాలలకు పంపించి ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు. జులై 7న ఎం.ఆర్.పి.ఎస్ జెండా నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. జులై 7న జెండా గ్రామంలో పండుగ వాతావరణం ఉండేలా చూడాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్పిఎస్ నాయకులు అనిల్, గాలయ్య, విజయ్, ఎర్రోళ్ల రమేష్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ చౌటకూరు మండలాధ్యక్షులు, గ్రామ నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్య శక్తిబిచదివే భవిష్యత్తు మాదిగ సమాజ ప్రగతికి విద్య మార్గం అన్నారు.

## మండల కేంద్రమైన కొండాపూర్ లో సర్ ప్రక్రియను పరిశీలించిన సంగారెడ్డి ఆర్ డి ఓ రాజేందర్.






తెలుగు జ్యోతి న్యూస్ 25 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

ప్రభుత్వం చేపట్టిన హోటళ్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కొండాపూర్ మండల కేంద్రమైన కొండాపూర్ గ్రామంలో సంగారెడ్డి డి ఓ సంగమేశ్వర్ కొండాపూర్ ఎం ఆర్ ఓ ,తో కలిసి పరిశీలించారు. ఆర్ బి ఓ సంగమేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సార్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని రెవెన్యూ అధికారులకు సహకరించాలి అన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా ఓటర్ జాబితా సవరణను తయారుచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ తహసిల్దార్ బి అశోక్, మరియు బి ఎల్ ఓస్, మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండారు దత్తాత్రేయ మాజీ గవర్నర్ ను కలిసిన ,సి కృష్ణమూర్తి యాదవ్, సి రామా గౌడ్.

తెలుగు జ్యోతి న్యూస్ 25 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి నియోజకవర్గ మల్కాపూర్ చౌరస్తాలో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వివాహ కార్యక్రమానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ మాజీ గవర్నర్, వారిని మర్యాదపూర్వకంగా కలిసిన సిరిగిరి కృష్ణమూర్తి యాదవ్ బీసీ సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మరియు సైదాపూర్ సర్పంచ్ , చింతకుంట రాధిక రామా గౌడ్ దంపతులు. మర్యాదపూర్వకంగా ఈరోజు కలవడం జరిగింది.

# బీబీజీ, శ్రీనిధి యూనివర్సిటీ టీజీ20 లీగ్ 2026కు అసోసియేట్ స్పాన్సర్‌గా భాగస్వామ్యం

**తెలుగు జ్యోతి జూన్ 25 హైద్రాబాద్ :**

హైదరాబాద్, 25 జూన్ 25, 2026: భారతదేశంలోని అతిపెద్ద ప్లాట్ డెవలపర్ అయిన బీబీజీ (దీదీ+), శ్రీనిధి యూనివర్సిటీ టీజీ20 లీగ్ 2026 సీజన్‌కు అసోసియేట్ స్పాన్సర్‌గా భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ టోర్నమెంట్ జూన్ 20 నుంచి జూలై 12 వరకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, ఉప్పల్‌లో జరుగుతోంది. ఈ భాగస్వామ్యం బీబీజీ ప్రతిష్ఠాత్మక 'ప్లాట్ పండగ' ప్రచార కార్యక్రమంతో అనుసంధానమై ఉండటంతో పాటు, క్రికెట్ మరియు సంపద సృష్టి అనే ఉమ్మడి అభిరుచుల ద్వారా తెలంగాణ ప్రజలతో మరింత దగ్గరవాలనే సంస్థ దృష్టిని ప్రతిబింబిస్తుంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) యాజమాన్యంలో నిర్వహిస్తున్న ఈ లీగ్, రాష్ట్రంలో తొలి అధికారిక ఫ్రాంచైజీ ఆధారిత టీ20 టోర్నమెంట్. తొలి సీజన్‌లో రంగారెడ్డి రైజర్స్, హైదరాబాద్ ఈ-చాంపియన్స్, వరంగల్ వారియర్స్, అన్విత ఖమ్మం ఏసెస్, మెదక్ ఫాల్కన్స్, కరీంనగర్ డైమండ్స్, పాలమూరు స్ట్రైకర్స్ మరియు అనురాగ్ నల్గొండ నైట్స్ అనే ఎనిమిది జట్లు మొత్తం 32 మ్యాచ్‌లలో తలపడుతున్నాయి. ఈ టోర్నమెంట్ రాష్ట్రంలోని ప్రతిభావంతులైన సీనియర్, యువ క్రికెటర్లను ఒకే వేదికపైకి తీసుకొస్తోంది. తిలక్ వర్మ, మహ్మద్ సిరాజ్, అమన్ రావు, రాహుల్ సింగ్, ఆరోన్ జార్జ్, సి.వి. మిలింద్ వంటి ప్రముఖ ఆటగాళ్లు, ఆశాజనక యువ క్రికెటర్లతో కలిసి ఈ లీగ్‌లో పాల్గొంటున్నారు. బీబీజీ ఈ లీగ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ తన విస్తరణను వేగవంతం చేస్తున్న సమయంలో జరిగింది. ఈ గ్రూప్ ఇప్పటికే 1.8 లక్షలకు పైగా కుటుంబాల విశ్వాసాన్ని సంపాదించడంతో పాటు, 24 జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకుంది. 30,000 మందికి పైగా స్వతంత్ర వ్యాపార భాగస్వాములను సాధికారత కల్పించిన బీబీజీ ప్రస్తుతం హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడతో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లోని 27 గ్రోత్ కారిడార్లలో 60 ప్రాజెక్టులను నిర్వహిస్తోంది. 'బీబీజీ తెలంగాణ ప్లాట్ పండగ' ద్వారా తెలంగాణ ప్రజల క్రికెట్ ప్రేమను సెలబ్రేట్ చేయడంతో పాటు, భూమి యాజమాన్యం ద్వారా సంపద సృష్టించే సంస్కృతిని ప్రోత్సహించడమే గ్రూప్ లక్ష్యంగా పెట్టుకుంది.

వ్యాపార కార్యకలాపాలకు అతీతంగా, బీబీజీ సేవా విభాగమైన 'బంగారు తల్లి ఫౌండేషన్' విద్యా కార్యక్రమాల ద్వారా 4.8 లక్షలకు పైగా బాలికల జీవితాలపై సానుకూల ప్రభావం చూపింది. పూర్తిగా బీబీజీ గ్రూప్ నిధులతో నడుస్తున్న ఈ ఫౌండేషన్, 2047 నాటికి 20 లక్షలకు పైగా బాలికలను సాధికారత కల్పించాలనే ప్రతిష్ఠాత్మక లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇది దేశ నిర్మాణం మరియు సమగ్ర సామాజిక అభివృద్ధిపట్ల బీబీజీ నిబద్ధతను చాటుతోంది. ఈ భాగస్వామ్యంపై

**బీబీజీ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ,**

"తెలంగాణ ప్రజల హృదయాల్లో క్రికెట్‌కు ప్రత్యేక స్థానం ఉంది. 'బీబీజీ ప్లాట్ పండగ' ప్రచార కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, అలాగే ప్రతి భారతీయుడు ఒక ప్లాట్‌ను సొంతం చేసుకోవాలనే మా దృష్టిని విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఈ భాగస్వామ్యం ఒక అర్థవంతమైన వేదికను అందిస్తోంది. అదే సమయంలో




క్రీడలకు మద్దతు ఇవ్వడం, యువతలో క్రికెట్ పట్ల మరింత ఆసక్తి పెంపొందించడం పట్ల మా నిబద్ధతను కూడా ఇది ప్రతిబింబిస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఈ రెండు లక్ష్యాల సాధనకు మేము తోడ్పడగలమని ఆశిస్తున్నాము" అని తెలిపారు. శ్రీనిధి యూనివర్సిటీ టీజీ20 లీగ్ 2026తో భాగస్వామ్యంలో భాగంగా, బీబీజీ ప్రతిష్ఠాత్మక "గేమ్ ఛేంజర్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డును అందిస్తోంది. మ్యాచ్ ఫలితంపై అత్యంత ప్రభావం చూపిన ఆటగాడిని ఈ అవార్డుతో సత్కరిస్తారు. మ్యాచ్‌ను మలుపుతిప్పిన ఇన్నింగ్స్, కీలక బౌలింగ్ స్పెల్ లేదా మ్యాచ్ గమనాన్ని మార్చిన ప్రదర్శన ఆధారంగా ఈ అవార్డును ఎంపిక చేస్తారు. ప్రతి మ్యాచ్ అనంతరం జరిగే అవార్డుల ప్రదానోత్సవంలో ఈ పురస్కారాన్ని అందజేస్తారు. మైదానంలోనూ, మైదానం వెలుపలనూ అత్యుత్తమ ప్రతిభ, పట్టుదల, ఆటను మలుపుతిప్పే ప్రదర్శనలను గౌరవించాలనే బీబీజీ నిబద్ధతకు ఇది ప్రతీక. బీబీజీ కుటుంబ సభ్యులు విజేత ఆటగాళ్లను సన్మానించి, వారి జట్లకు అందించిన విశిష్ట సేవలను అభినందిస్తారు.

## పాపిరెడ్డిగూడలో రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 25**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్యతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి జరుగుతోందన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తొలగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రఘు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండె రాణి, అబ్బి సుందరయ్య, మాజీ సర్పంచ్ శివయ్య, వార్డు సభ్యులు బాలకృష్ణ, రవి, సురేష్, నందు, రామకృష్ణ, శ్రీను, తాండ్ర శ్రవణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్, సత్యం, యాదయ్య, రఘు, బాలరాజ్, నర్సింలు, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఇంప్లాంట్ సెంటర్ ఘన ప్రారంభం

**తెలుగు జ్యోతి జూన్ 25 హైద్రాబాద్**

ఏపీ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఽ ఇంప్లాంట్ సెంటర్ 40వ శాఖను నానక్‌రామ్‌గూడలో ఘనంగా ప్రారంభించిన సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు లిలిడా. కడియాల రాజేంద్ర, డా. కడియాల విద్య ,డా. కె. సుజాత రెడ్డి మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందిస్తున్న తమ సంస్థ నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాల్లో విజయవంతంగా సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ నూతన శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి గౌరవ అతిథిగా, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ప్రత్యేక అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. కడియాల రాజేంద్ర మాట్లాడుతూ, తమ ఆసుపత్రుల్లో అత్యాధునిక కార్పొరేట్ స్థాయి డెంటల్ టెక్నాలజీ, ప్రపంచ స్థాయి పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, ప్రత్యేకనైపుణ్యంకలిగినసిబ్బంది తోసేవలుఅందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం అనేక ఆసుపత్రులు పాత సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తుండగా, తమ ఆసుపత్రుల్లో అత్యాధునిక డిజిటల్ డెంటిస్ట్రీ వ్యవస్థలను



అందుబాటులో ఉంచామని చెప్పారు. ఆసుపత్రిలో డిజిటల్ ఎక్స్-రేలు, త్రీడీ సి బి సి టి స్కానింగ్, అడ్వాన్స్‌డ్ డెంటల్ ఇంప్లాంట్స్, లేజర్ డెంటిస్ట్రీ, కంప్యూటరైజ్డ్ రూట్ కెనాల్ చికిత్సలు, డిజిటల్ స్మైల్ డిజైనింగ్, ఆధునిక స్టెరిలైజేషన్ వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆసుపత్రిలో ఉపయోగిస్తున్న పరికరాల గురించి ప్రశ్నించగా, అత్యాధునిక హైటెక్ కార్పొరేట్ స్థాయి పరికరాలు, అంతర్జాతీయ ప్రమాణాల వైద్యసేవలుఅందిస్తున్నామని డా. రాజేంద్ర తెలిపారు. పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన రోగులకు ప్రత్యేక సహాయంఅందించడంతో పాటు, ప్రస్తుతం ప్రారంభోత్సవం సందర్భంగా చికిత్సా రుసుములపై ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజల విశ్వాసమే తమ సంస్థ విజయానికి కారణమని, తమ ఆసుపత్రులు ప్రజల నమ్మకాన్ని పొందిన సంస్థలుగా ఎదిగాయని పేర్కొన్నారు. నానక్‌రామ్‌గూడలోని అపోలో హాస్పిటల్ ఎగ్జిట్ గేట్ సమీపంలో ప్రారంభమైన ఈ నూతన శాఖ ద్వారా మరింత మంది ప్రజలకు అత్యుత్తమ దంత వైద్య సేవలు అందించగలమనే ఆనందాన్ని డా. కడియాల రాజేంద్ర, డా. కడియాల విద్య, డా. కె. సుజాత రెడ్డి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన శాఖ ప్రారంభోత్సవాన్ని అభినందించారు.

## చేగూర్ గ్రామంలో మెడ్ క్యూ ఫార్మాస్ ఘన ప్రారంభం





ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్-- గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 25**

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ క్యూ ఫార్మాస్ జనరల్ స్టోర్ ను ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ విట్టల్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఔషధాలు, ఆరోగ్య సంబంధిత సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని అన్నారు. మెడ్ క్యూ ఫార్మాస్ ప్రారంభం ద్వారా చేగూర్ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువ అవుతాయని తెలిపారు. మాజీ సింగిల్ విండో చైర్మన్ విట్టల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో వ్యాపార, సేవా రంగాల విస్తరణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. యువత స్వయం ఉపాధి రంగంలో ముందుకు వచ్చి ఉపాధి అవకాశాలు సృష్టించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, విట్టల్ స్టోర్‌ను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వ్యాపార సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుర్ రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్, నందిగామ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్, ఉప సర్పంచ్ అప్పల సిద్దయ్య, వార్డు సభ్యుల పబ్బే శేఖర్, గుండాల శ్రీనివాస్, నర్సప్పగూడ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగల్ కుమార్, ఎస్ శేఖర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు టి రవి, వెంకమ్మగూడ బండ మల్లేష్, ఎన్ జంగయ్య, పెట్రోల్ బంక్ రమేష్, గోస్తి రవి,వడ్డె శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




తెలుగు జ్యోతి జీబఅవ 25 కూకట్పల్లి:మీాజ దేశపతి శ్రీనివాస్, దేవిప్రసాద్ గారు ఇటీవల స్వర్గస్తులైన శ్రీ గొట్టిముక్కల పద్మారావు గారికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.

# నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం పాల్గొన్న "డిఎస్పి "







**ఆమదాలవలసలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు జిల్లాలో ఆమదాలవలస పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో , మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వివేకానంద పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూద యువత, మహిళలు, విద్యార్థులకు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థ, సమాజంపై కలిగే అనర్థాలు గురించి పోలీసు అధికారులు వివరించారు. గంజాయి, మాదక ద్రవ్యాలు, మత్తు మాత్రలు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రమాదం ఎప్పుడు ఎక్కడ జరుగుతుందో ఎవరికి తెలియదు కాబట్టి ప్రతి ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని అన్నారు. యువత తమ లక్ష్యాల సాధనకు విద్య, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మాదక ద్రవ్యాలు రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు. సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజాన్ని ఈ ముప్పు నుంచి కాపాడేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలు, మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం అందించడం ద్వారా నేరాల నియంత్రణకు తోడ్పడవచ్చన్నారు. ఎస్సై కాంతారావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిని కూడా దెబ్బతీసే సామాజిక సమస్యగా మారిందని అధికారులు పేర్కొన్నారు. స్నేహితుల ప్రభావం, తప్పుడు ప్రచారం లేదా కుతూహలం కారణంగా విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు ,ఎస్సై టూ కాంతారావు పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత స్థానికులు పాల్గొన్నారు.

# గడిగె అశ్విని - శ్రీకాంత్ గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 25

తలకొండపల్లి మండలంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో నందిగామ మండలం చేగూర్ గ్రామానికి చెందిన బంటారం ఐశ్వర్య, మల్లేష్ గౌడ్ కుటుంబ సభ్యుల మేనల్లుడు గడిగే అశ్విని - శ్రీకాంత్ గౌడ్ వివాహ వేడుక ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఉమ్మడి కొత్తూరు మండలం మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధి పథంలో సాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకకు హాజరైన బంధుమిత్రులు, గ్రామ పెద్దలు నూతన జంటకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగూర్ ఉమ్మడి గ్రామ సర్పంచులు మంకాల శ్రీశైలం, గొల్లపల్లి అశోక్, బుగ్గ సాలయ్య, ఉప సర్పంచ్ల సంఘం నందిగామ





మండల అధ్యక్షుడు ఆవుల మంద శివశంకర్, మాజీ సర్పంచ్ బుయ్యని రజిత-వీరేందర్ గౌడ్, మాజీ గీతా కార్మికుల సంఘం అధ్యక్షుడు ఎం రాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రనట్ల సురేష్ గౌడ్, వార్డు సభ్యులు ఎం భాస్కర్ గౌడ్, ఎస్ శ్రీనివాస్ గౌడ్, వెంకమ్మగూడ వార్డు సభ్యుడు చిర్ర నరసింహ, మాజీ వార్డు సభ్యుడు ఎం యాదగిరి గౌడ్, పబ్బే శ్రీశైలం, పబ్బే రవితేజ, కొత్తపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లేకపోతుల మహేష్ గౌడ్, బంటారం బాలరాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు గ్రామస్తులు, బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాహ వేడుక ఆత్మీయత, ఆనందం, కుటుంబ సభ్యుల సందడితో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అతిథులతో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ సందడిగా మారింది.

# నేకునాంపూర్ వార్డులో కమిషనర్ జి. సృజన ఐఏఎస్ పర్యటన





**ప్రజా సమస్యలపై దృష్టి**
**నివాసితులతో సమావేశం**
**వీధి దీపాలు, ఆక్రమణలు**
**డ్రైనేజ్, భద్రత అంశాలపై వినతులు**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి :25జూన్ :


ఒక వార్డు ప్రతిరోజు కార్యక్రమంలో భాగంగా కమిషనర్ జి. సృజన ఐఏఎస్, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్‌తో కలిసి నేడు నర్సింగి సర్కిల్ పరిధిలోని నేకునాంపూర్ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో నివాసితులు మరియు ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులతో సమావేశమై స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజలు తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వీధి దీపాల ఏర్పాటు, ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు, యూజీడీ సామర్థ్యం పెంపు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, పార్క్ లైటింగ్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై వినతులు అందించారు. అలాగే వైన్ షాపుల తరలింపు, పాషా కాలనీలో నీటి నిల్వ సమస్యపై కూడా ఫిర్యాదులు చేశారు. ప్రజల నుండి వచ్చిన అన్ని వినతులను తక్షణమే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జోన్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్, జీస్కేల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌లో మెజారిటీ వాటా కొనుగోలుకు -- కృత్రిమ మేధస్సు (AI) డేటా సెంటర్ ఇంజినీరింగ్ రంగంలో వ్యూహాత్మక ప్రవేశం

తెలుగు జ్యోతి హైదరాబాద్, జూన్ 25, 2026:

భారతదేశంలోని ప్రముఖ సూక్ష్మ మరియు బహుళ విభాగాల ఇంజినీరింగ్ సంస్థ స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ (SETL) (బీఎస్ఈ: 544333), కృత్రిమ మేధస్సు డేటా సెంటర్ ఇంజినీరింగ్ మౌలిక సదుపాయాల రంగంలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన జీస్కేల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో మెజారిటీ వాటాను కొనుగోలు చేయనున్నట్లు ఈరోజు ప్రకటించింది.

స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్, జీస్కేల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌లో గరిష్టంగా 51 శాతం వాటాను ప్రాథమిక మూలధన పెట్టుబడి మరియు ప్రస్తుత వాటాదారులతో వ్యూహాత్మక వాటాల మార్పిడి విధానం ద్వారా కొనుగోలు చేయాలని ప్రతిపాదించింది. ఇందుకోసం తొలి దశ పెట్టుబడిగా సుమారు ?190 కోట్లను కేటాయిస్తోంది. దశలవారీ విస్తరణ ప్రణాళికలో భాగంగా, ఈక్విటీ కొనుగోలు, సామర్థ్య విస్తరణ మరియు సంయుక్త వ్యాపార నిర్వహణ కోసం మొత్తం సుమారు ?500 కోట్ల పెట్టుబడిని స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ఆమోదించింది. ఈ మొత్తం పెట్టుబడిని సంస్థ తన అంతర్గత నగదు ప్రవాహాల ద్వారానే సమకూర్చనుంది. 2027 ఆర్థిక సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని, మా ప్రధాన ఇంజినీరింగ్ వ్యాపారం యొక్క బలమైన పునాదులపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. ప్రస్తుత ఆర్డర్లు, వినియోగదారులతో ఉన్న సంబంధాలు మరియు కొనసాగుతున్న వృద్ధి కార్యక్రమాల ఆధారంగా, మార్కెట్ పరిస్థితులు మరియు అమలు ఫలితాలకు లోబడి, ప్రస్తుతం ఉన్న కార్యకలాపాల్లో సుమారు 40 నుంచి 50 శాతం వరకు ఆదాయ వృద్ధిని సాధించాలని యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కొనుగోలు స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ విస్తరణ వ్యూహంలో ఒక కీలక మైలురాయి. ఫార్మాస్యూటికల్, రసాయన మరియు జీవసాంకేతిక రంగాలకు దశాబ్దకాలంగా అందిస్తున్న "ఆలోచన నుంచి ప్రారంభోత్సవం వరకు" సమగ్ర ఇంజినీరింగ్ పరిష్కారాల అనుభవాన్ని ఇప్పుడు వేగంగా అభివృద్ధి చెందుతున్న ూ× డేటా సెంటర్ రంగంలోకి విస్తరిస్తోంది. 2030 నాటికి భారతదేశంలోని ూ× మరియు భారీ స్థాయి డేటా సెంటర్ మౌలిక సదుపాయాల రంగంలో సుమారు 20 నుంచి 25 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు అవసరమవుతాయని అంచనా. ఈ అభివృద్ధి ప్రయాణంలో ప్రముఖ ఇంజినీరింగ్ భాగస్వామిగా నిలవాలని SETL సంకల్పించింది. జీస్కేల్ ఎనర్జీ తన వ్యవస్థాపకుడు మరియు నాయకత్వ బృందం ఆధ్వర్యంలోనే కొనసాగుతుంది. అయితే స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ వ్యూహాత్మక మార్గదర్శకత్వం, మూలధన సహాయం, తయారీ సామర్థ్యం మరియు సమగ్ర అమలు నైపుణ్యాన్ని అందిస్తుంది. జీస్కేల్ యొక్క ప్రత్యేక డేటా సెంటర్ పరిజ్ఞానాన్ని స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ యొక్క ఇంజినీరింగ్ నైపుణ్యంతో సమన్వయం చేసి, విద్యుత్ మరియు శీతలీకరణ మౌలిక సదుపాయాల నుంచి ఖచ్చితమైన తయారీ, స్వయంచాలక వ్యవస్థలు మరియు ప్రారంభ నిర్వహణ వరకు పూర్తి స్థాయి AI డేటా సెంటర్ పరిష్కారాలను అందించనుంది. ఈ కొనుగోలు గురించి స్పందిస్తూ స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నాగేశ్వరరావు కందుల మాట్లాడుతూ: "2013 నుంచి స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ నిర్మించిన ప్రతి విజయానికి ఇది సహజమైన తదుపరి అడుగు. ఫార్మా మరియు రసాయన పరిశ్రమలకు విశ్వసనీయ ఇంజినీరింగ్ భాగస్వామిగా మమ్మల్ని నిలబెట్టిన ఖచ్చితత్వం మరియు సమగ్ర అమలు సామర్థ్యమే ఇప్పుడు ూ× విప్లవాన్ని ముందుకు నడిపించే డేటా సెంటర్లకు బలం చేకూర్చనుంది. జీస్కేల్ యొక్క రంగ నైపుణ్యం మరియు శ్రీ కాసు బ్రహ్మారెడ్డి నాయకత్వంతో, భారీ స్థాయిలో ఆలోచన నుంచి ప్రారంభోత్సవం వరకు పూర్తి ూ× డేటా సెంటర్ పరిష్కారాలను అందించే వేదికను మేము నిర్మిస్తున్నాము." జీస్కేల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ శ్రీ కాసు బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ : "స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్




తో భాగస్వామ్యం జీస్కేల్‌కు ఒక రూపాంతరాత్మక అడుగు. రాజుూ యొక్క తయారీ సామర్థ్యం, ఆర్థిక బలం మరియు లోతైన ఇంజినీరింగ్ అనుభవంతో, భారతదేశం యొక్క తదుపరి తరం డిజిటల్ మౌలిక సదుపాయాల కోసం ప్రపంచ స్థాయి ూ× డేటా సెంటర్ ఇంజినీరింగ్ పరిష్కారాలను అందించగల స్థితిలో మేము ఉన్నాము."

డేటా సెంటర్ రంగంలో 25 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన నిపుణుడు, అలాగే భారతదేశంలోని ప్రముఖ డేటా సెంటర్ సంస్థలలో ఒకటైన ఒ్ఙతీశ్రీూ డేటా సెంటర్స్ మాజీ అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మారెడ్డి నాయకత్వంలోని జీస్కేల్ ఎనర్జీ ప్రస్తుతం సుమారు 4 లక్షల చదరపు అడుగుల కార్యాచరణ మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. దశలవారీ విస్తరణ ద్వారా 2028 ఆర్థిక సంవత్సరం నాటికి దీనిని 10 లక్షల చదరపు అడుగులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ రంగంలోకి స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ప్రవేశం బలమైన ఆర్థిక స్థితి ఆధారంగా జరుగుతోంది. 2026 ఆర్థిక సంవత్సరంలో సంస్థ సుమారు ?793 కోట్ల ఆదాయాన్ని నమోదు చేయగా, వడ్డీ, పన్నులు, తరుగుదల ముందు లాభదాయకత (EBITDA) సుమారు 17.4 శాతంగా నమోదైంది. సంస్థ వద్ద ప్రస్తుతం సుమారు ?220 కోట్ల నగదు మరియు ద్రవరూప ఆస్తులు ఉన్నాయి. అలాగే 2026 ఏప్రిల్‌లో CRISIL ద్వారా "ూ/పాజిటివ్" రేటింగ్‌కు అప్‌గ్రేడ్ చేయబడింది. మొత్తం పెట్టుబడి కార్యక్రమం అంతర్గత నిధుల ద్వారానే నిర్వహించబడుతుంది; కొత్త రుణాలు తీసుకోబడవు.

కొత్తగా ఏర్పాటు చేసిన AI మౌలిక సదుపాయాల ఇంజినీరింగ్ వేదిక -- జీస్కేల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ - ద్వారా మేము అధిక అవకాశాలు కలిగిన ఒక కొత్త రంగంలోకి అడుగుపెడుతున్నాము. తయారీ కార్యకలాపాలు 2026 నవంబర్ నుంచి ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నందున, 2027 ఆర్థిక సంవత్సరంలో ఈ వ్యాపారం నుంచి సుమారు నాలుగు నెలల ఆదాయం మాత్రమే ప్రతిబింబిస్తుంది. ఈ ప్రారంభ దశలోనే ప్రాజెక్టుల అమలు మరియు వినియోగదారుల షెడ్యూళ్లకు లోబడి సుమారు ?250 కోట్ల ఆదాయాన్ని ఈ విభాగం నుంచి సాధించాలని యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కొనుగోలు, సూక్ష్మ ఇంజినీరింగ్ మరియు తదుపరి తరం డిజిటల్ మౌలిక సదుపాయాల సంగమంలో స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ స్థితిని మరింత బలోపేతం చేస్తుంది. సంస్థ యొక్క తయారీ సామర్థ్యాన్ని, సమగ్ర అమలు నైపుణ్యాన్ని జీస్కేల్ యొక్క ప్రత్యేక పరిజ్ఞానంతో కలిపి, భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ూ× మరియు భారీ స్థాయి డేటా సెంటర్ రంగంలోని అవకాశాలను అందిపుచ్చుకునే స్థితిలో నిలబెడుతుంది. ఇది ఒక దీర్ఘకాలిక గొప్ప అవకాశానికి కేవలం ఆరంభం మాత్రమే అని మేము విశ్వసిస్తున్నాము. సామర్థ్యాలు పెరుగుతున్న కొద్దీ, వినియోగదారులతో సంబంధాలు మరింత బలపడుతున్న కొద్దీ, సాంకేతికత ఆధారిత మరియు అత్యున్నత నాణ్యత గల ఇంజినీరింగ్ వేదికను నిర్మించి వినియోగదారులకు, వాటాదారులకు స్థిరమైన విలువను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము.

**స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ గురించి**

స్టాండర్డ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ (రాజుూ) భారతదేశంలోని ప్రముఖ సూక్ష్మ మరియు బహుళ విభాగాల ఇంజినీరింగ్ సంస్థ. ఔషధ, రసాయన, జీవసాంకేతిక, ఆహార ప్రాసెసింగ్ మరియు ూ× డేటా సెంటర్ రంగాలకు ఆలోచన నుంచి ప్రారంభోత్సవం వరకు సమగ్ర పరిష్కారాలను అందిస్తోంది. 2013లో స్థాపించబడిన ఈ సంస్థ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉంది. సుమారు 12 లక్షల చదరపు అడుగుల తయారీ మరియు ఇంజినీరింగ్ మౌలిక సదుపాయాలను నిర్వహిస్తూ, భారతదేశంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లలోని వినియోగదారులకు సేవలందిస్తోంది. 2026 ఆర్థిక సంవత్సరంలో సంస్థ సుమారు ?793 కోట్ల ఆదాయాన్ని నమోదు చేయగా, జ=×ూ×ూ ద్వారా "ూ/పాజిటివ్" రేటింగ్ పొందింది.

**జీస్కేల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ గురించి**

జీస్కేల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, వేగంగా అభివృద్ధి చెందుతున్న ూ× డేటా సెంటర్ మౌలిక సదుపాయాల రంగంపై దృష్టి సారించిన ప్రత్యేక ఇంజినీరింగ్ మరియు మౌలిక సదుపాయాల సంస్థ. మిషన్-క్రిటికల్ మౌలిక సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థలు, శీతలీకరణ వ్యవస్థలు, మాడ్యులర్ పరిష్కారాలు మరియు సంపూర్ణ ప్రాజెక్టు అమలులో సంస్థకు లోతైన నైపుణ్యం ఉంది. భారీ స్థాయి ూ× డేటా సెంటర్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మద్దతు అందిస్తూ, కృత్రిమ మేధస్సు పనిభారం, క్లౌడ్ వేదికలు మరియు అత్యున్నత పనితీరు గల కంప్యూటింగ్ వాతావరణాల కోసం విస్తరించగల, విశ్వసనీయ మరియు శక్తి-సమర్థ సదుపాయాల ఏర్పాటుకు సంస్థ తోడ్పడుతోంది. రంగ నైపుణ్యం, పరిశ్రమ సంబంధాలు, అమలు సామర్థ్యం మరియు మార్కెట్ ప్రాప్యతను సమన్వయం చేసి, భారీ స్థాయి AI మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయడమే సంస్థ లక్ష్యం.

# డాక్టర్ అవార్డు గ్రహీత ,డీ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల గుచ్చం శాలువాతో సత్కారం.







తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 25 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణం డాక్టర్ డీ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల బొకే అందించి శాలువాతో ఘనసత్కారం నిర్వహించిన డాక్టర్ శుభంత్, డాక్టర్ రిషికేష్, డాక్టర్ సాయి, వారి స్నేహితులు తదితరులు పాల్గొని వారు మాట్లాడుతూ మీరు గత మూడు దశాబ్దాలుగా సామాజిక కార్యకర్తగా సోషల్ వర్క్ చేస్తున్నందుకు మిమ్మల్ని ఆసియా వేదిక ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ, డాక్టర్ ఆకుల రమేష్, మరియు వారి ప్రతినిధి బృందం గుర్తించి డాక్రేట్ అవార్డు ప్రధానం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో మంచి అవకాశాలు రావాలని, ప్రజలకు, విద్యార్థులకు, రైతులకు వారి సంక్షేమ అభివృద్ధి కోసం పని చేస్తారని ఆశిస్తున్నామన్నారు.

# చైనా లక్ష్యంగా భారత్ కొత్త వ్యూహం..

భారత సైనిక ఆధునికీకరణ కొత్త దశకు చేరుకుంటోంది. ఒకప్పుడు ప్రధానంగా పాకిస్థాన్‌ను దృష్టిలో పెట్టుకుని రక్షణ వ్యూహాలను రూపొందించిన భారత్.. ఇప్పుడు చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లపై మరింత దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల దీర్ఘశ్రేణి క్షిపణులు, అధునాతన ఆయుధ వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. అంతర్జాతీయ పరిశోధనా సంస్థ SIPRI తాజా నివేదిక ప్రకారం.. చైనా సైనిక శక్తి పెరుగుతుండటం, పాక్‌తో దాని వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడటం భారత్ రక్షణ ప్రణాళికలపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో దూరప్రాంతాల్లోని లక్ష్యాలను కచ్చితంగా ఛేదించే సామర్థ్యాలను భారత్ వేగంగా పెంచుకుంటోంది. గతంలో సుమారు 2,000 కిలోమీటర్ల పరిధి ఉన్న అణ్వాయుధ సామర్థ్య క్షిపణులకే పరిమితమైంది. ఇప్పుడు 3,000 కిలోమీటర్లకు పైగా ప్రయాణించే క్షిపణులను సైన్యంలోకి తీసుకొస్తోంది. ఈ ఏడాది జనవరి నాటికి భారత్ వద్ద 24 అగ్ని-5 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక



# నాయకత్వానికి తొలి అడుగు జెనెసిస్ స్కూల్‌లో ఇన్వెస్టిచర్ సెరిమనీ

**విద్యార్థి నాయకులకు బాధ్యతల అప్పగింత**

**క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు రావాలని పిలుపు**

తెలుగుజ్యోతి మదీనాగూడ:25 జూన్ :

మదీనాగూడలోని జెనెసిస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇన్వెస్టిచర్ సెరిమనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లెఫ్టినెంట్ కల్నల్ అరవింద్ కుమార్ రెడ్డి హాజరై విద్యార్థి నాయకులకు ప్రేరణాత్మక సందేశం అందించారు.కార్యక్రమంలో అరుణ్ కుమార్, నందిత ప్రకాష్, చైర్మన్ జైపాల్, డైరెక్టర్లు అనన్య, అవినాష్, ప్రిన్సిపాల్ నళిని తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. ఇన్వెస్టిచర్



సెరిమనీ ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాభావం, క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు.ముఖ్య అతిథి అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా లభించే శిక్షణ విద్యార్థుల్లో దేశభక్తి, ధైర్యం, నాయకత్వం వంటి గుణాలను పెంచుతుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.




కార్యక్రమంలో ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, సాష్‌లు ప్రదానం చేసి బాధ్యతలు అప్పగించారు. వారు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఎస్.ఎం. రాజీవ్, గీతా జోసెఫ్, రవి కుమార్ మరియు ఎన్‌సీసీ సభ్యులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## కంబాలపల్లి గ్రామంలో మొహరం పీర్ల పండుగ సందర్భంగా విరాళం విరాళం అందించిన సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబు.



తెలుగు జ్యోతి న్యూస్ 25 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సదాశివపేట మండలం కంబాలపల్లి గ్రామంలో మొహరం, పీర్ల పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబు వారు తమ వంతు విరాళంగా రూపాయలు, 5000 / పీర్ల కమిటీ వారికి స్వచ్ఛందంగా ఇవ్వడం జరిగింది. సర్పంచ్ భారతమ్మ బాబు మాట్లాడుతూ మొహరం, పీర్ల పండుగను గ్రామీణ ప్రాంతాల్లో కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి పీర్ల పండుగ నిర్వహిస్తామన్నారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా సంతోషంగా ఈ యొక్క పీర్ల పండుగ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, సోదరా భావంతో సామరస్యంగా పండుగలు నిర్వహించుకోవాలని తెలియజేసినారు. శాంతియుత వాతావరణం లో మొహరం పండుగ నిర్వహించుకుందామని తెలియజేశారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు ,యువకులు, ముస్లిం సోదర సోదరీమణులకు మొహరం, పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శేరిలింగంపల్లిలో ఎస్ ఐ ఆర్ 2026 ఓటర్ల సవరణకు హెల్ప్‌లైన్ డెస్క్ ఏర్పాటు







**పేరు నమోదు, మార్పులు, తొలగింపులకు ప్రత్యేక సేవలు**

**ప్రజలకు ఉపయోగపడాలని అధికారుల పిలుపు**

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి :25 జూన్ :

రంగారెడ్డి జిల్లా పరిధిలోని 052–శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 2026 సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ – 2026) కార్యక్రమం కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు సౌకర్యం కల్పించేందుకు హెల్ప్‌లైన్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, దిద్దుబాట్లు, చిరునామా మార్పులు వంటి సేవల కోసం ఈ హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంటుంది.ప్రజలు తమ ఓటర్ వివరాలకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ఫిర్యాదులు ఉంటే హెల్ప్‌లైన్ నంబర్ 9390277280 ద్వారా సంప్రదించవచ్చు. ఈ సేవలు ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటర్ల జాబితాలో తమ వివరాలను సరిచూసుకోవాలని ఈఆర్వో మరియు జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ కోరారు.

## గడిగే అశ్విని - శ్రీకాంత్ గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించిన మామిళ్ల విఠల్, జెట్ట కుమార్ కుర్మా



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 25

తలకొండపల్లి మండలంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో చేగూర్ గ్రామానికి చెందిన బంటారం ఐశ్వర్య మల్లేష్ గౌడ్ మేనల్లుడు గడిగే శ్రీకాంత్ గౌడ్ అశ్విని వివాహ వేడుకలో చేగూర్ గ్రామ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్, బండోనిగూడ గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పబ్బే శేఖర్, టిఆర్ఎస్ నాయకులు కూతురు బుచ్చయ్య, ఎస్ శేఖర్ గౌడ్, జంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుగుడం రవి, రమేష్, వడ్డే శ్రీనివాస్, గోస్తి రవి, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కంబాలపల్లి గ్రామంలో సార్, SIR ను ప్రారంభించిన సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి.

తెలుగు జ్యోతి న్యూస్ 25 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.





సదాశివపేట మండలం, కంబాలపల్లి గ్రామంలో ఎస్ ఆర్ ను ప్రారంభించిన సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి గ్రామ సర్పంచ్ భారతమ్మ బాబు గార్లతో కలిసి సర్,SIR కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ SIR మ్యాపింగ్ చేయించుకోవాలని తెలిపిన సి డి సి చైర్మన్ గడిల రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు బిఎల్ఓ లు పంచాయతీ వార్డు సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ప్రభు ,సయ్యద్ ,అఫ్రీద్ బేగం, గ్రామ పెద్దలు కుమ్మరి భగవంతు, బోయిన సూరయ్య ,సయ్యద్ షఫీ, ఎరుకల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## చర్ల గోపులారంలో సర్ ను ప్రారంభించిన అంగన్వాడి టీచర్ అనసూయ.

తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 25 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

కొండాపూర్ మండలం, చర్ల గోపులారంలో ఈరోజు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చర్లగోపులారంలో ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమం అంగన్వాడి టీచర్ పట్నం అనసూయ వారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అంగన్వాడి టీచర్ పట్నం అనసూయ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని బి ఎల్ వో లు తమ తమ ఇండ్ల వద్దకే వస్తారు ఆ సమయంలో వారికి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను ప్రభుత్వం బి ఎల్ వో లు వచ్చి అడిగిన ఐడి ప్రూఫ్స్ ని, ఫోటోను వారికి అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడి టీచర్ పట్నం అనసూయతో పాటు, డి జానయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, జి వినీత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు చాకలి లక్ష్మయ్య, కిందింటి ఏసేపు, గుండు రాములు, మేతరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## చేగూరులో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కార్యక్రమం ప్రారంభం



**ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం: సర్పంచ్ మంకాల శ్రీశైలం**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 25

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కోసం చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=)–2026' కార్యక్రమం నందిగామ మండలం చేగూరు గ్రామంలో గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన అవగాహన పోస్టర్లను గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, గ్రామ కార్యదర్శి నవీన్, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంకాల శ్రీశైలం మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించి, ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా రూపొందించడమే ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసి వివరాలను సేకరిస్తారని, గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేసుకోవాల్సిన వారు, వివరాలు సవరించుకోవాల్సిన వారు, చిరునామా మార్పులు లేదా ఇతర సవరణలు చేయించుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి పౌరుడు తన ఓటు హక్కును నమోదు చేసుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరూర్ సతీష్, గ్రామపంచాయతీ సెక్రెటరీ అంగన్వాడి టీచర్ గుత్తికొండ శివ నీల, మంజుల, గ్రామపంచాయతీ కారోబార్ భీమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జులై 7న ఘనంగా ఎంఆర్పిఎస్ జెండాని ఎగరవేయాలి.





**పెద్ద గీత మాదిగ ఎం ఎం ఎస్ రాష్ట్ర నాయకులు.**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఎన్ ప్రవీణ్ కుమార్ మాదిగ.**

తెలుగు జ్యోతి న్యూస్ 24 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, కంది మండలం జుల్కల్ గ్రామం (గో టు విలేజ్) కార్యక్రమం నిర్వహించారు. మాదిగ సమాజ అభివృద్ధికి విద్య ప్రధాన కారణం, విద్దే బలం అనే లక్ష్యంతో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో జుల్కల్ గ్రామంలో ( గో టు విలేజ్) కార్యక్రమం నిర్వహించబడింది. ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు, గో టు విలేజ్ కార్యక్రమం పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి హాజరై యువతకు దిశా నిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ మాదిగ సమాజ భవిష్యత్తు విద్యుత్ తోనే మారుతుంది అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇప్పటినుంచి పాఠశాలలకు పంపించి ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు. జులై 7న ఎం.ఆర్.పి.ఎస్ జెండా నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. జులై 7న జెండా గ్రామంలో పండుగ వాతావరణం ఉండేలా చూడాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్పిఎస్ నాయకులు అనిల్, గాలయ్య, విజయ్, ఎర్రోళ్ల రమేష్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ చౌటకూరు మండలాధ్యక్షులు, గ్రామ నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్య శక్తిబిచదివే భవిష్యత్తు మాదిగ సమాజ ప్రగతికి విద్య మార్గం అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం ను జయప్రదం చేయండి గజ్జలకాంతం.

తెలుగు జ్యోతి న్యూస్ 25 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం ను జయప్రదం చేయాలని గజ్జలకాంతం పిలుపునిచ్చారు. ఈనెల 28న ఇందిరా పార్కులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సభ జయప్రదం చేయాలని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు పిడమర్తి రవి ఆధ్వర్యంలో జరిగే సభను విజయవంతం చేయండి ఎండి రహీం ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ అడ్వకేట్ హరినాయక్ ,సంజు నాయక్ తదితరులు తెలియజేశారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం.. విద్యార్థుల్లో చైతన్యం నింపిన కొత్తూరు పోలీసులు





**ఫాతిమా స్కూల్, ఐటీఐ కళాశాలలో భారీ అవగాహన సదస్సు డ్రగ్స్ సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తప్పవు: సీఐ నర్సయ్య**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 25

యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టే మాదకద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించేందుకు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో ఫాతిమా స్కూల్, ఐటీఐ కళాశాలలో భారీ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు సీఐ నర్సయ్య మాట్లాడుతూ యువత మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు కుటుంబాలను కూడా తీవ్ర ఇబ్బందుల్లోకి నెడతాయని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలీసు అధికారులు ఎన్‌డిపీఎస్ చట్టం--1985 గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం లేదా వినియోగంలో పాల్గొన్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకసారి నేర చరిత్ర నమోదైతే ఉద్యోగ అవకాశాలు, ఉన్నత విద్య తదితర భవిష్యత్ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. సదస్సులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ సమాజంలో అవగాహన కల్పిస్తామని విద్యార్థులు సంకల్పించారు. అనంతరం డ్రగ్స్ నియంత్రణ, వ్యసనాల నివారణకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను పంపిణీ చేశారు. మాదకద్రవ్యాల సరఫరా లేదా వినియోగంపై సమాచారం ఉన్నా, వ్యసనాల నుంచి బయటపడేందుకు సహాయం కావాలన్నా ప్రభుత్వ డీ-అడిక్షన్ హెల్ప్‌లైన్ 14446 ను సంప్రదించాలని పోలీసులు సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సైలు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుపై పొంగి పారుతున్న మురికి నీరు సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్

**ధర్నాలు చేస్తే గాని అధికారులకు**
**డిప్యూటీ కమిషనర్ కు చలనం రాదా?**
**నిజాంపేట సర్కిల్ సమస్యలు పట్టించుకోని డిప్యూటీ కమిషనర్**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 25





నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ డివిజన్ లోని శిల్పా ప్యారడైజ్,సైదప్ప బస్తి, ప్రశాంతి హిల్స్, సాయి కీర్తి లేఅవుట్, ఎలిఫెంట్ సర్కిల్ రోడ్ అనేక చోట్ల పొంగిపొర్లుతున్న డ్రైనేజీలపై నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులు అధికార పార్టీ నిరంకుశ వైఖరికి నిరసనగా ప్రగతి నగర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి అధ్యక్షతన కాలనీవాసులు మరియు విద్యార్థులతో కలిసి కాకతీయ హిల్స్ శివాజీ చౌక్ నుండి శిల్పా ప్యారడైజ్ వరకు వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అధ్యక్షులు నరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఇంకా ఈ చౌరస్తాలో గత వారం రోజులుగా రోడ్డుపై మురికి నీరు వరద పారుతున్న డిప్యూటీ కమిషనర్ కానీ శానిటేషన్ సిబ్బంది కానీ వాటిపై చర్యలు తీసుకోకపోవడం ఏంటి అని ప్రశ్నించారు మొద్దు నిద్రలో ఉన్న అధికారులు వెంటనే మేల్కొని మురికి నీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కమిషనర్ షాబీర్ అలీ కి సమస్యలపై ప్రజలు ధర్నాలు చేస్తే కానీ సమస్యలు గుర్తుకు రావా అని ప్రశ్నించారు? ప్రగతి నగర్ లో గత వారంలో డంపింగ్ యార్డ్ సమస్యపై, వాటర్ సమస్య పై ధర్నా చేస్తే నే వాటికి పరిష్కారం చేశారని మొద్దు నిద్రలో ఉన్న డిప్యూటీ కమిషనర్ మాకెందుకు అని నినాదాలు చేశారు. డిప్యూటీ కమిషనర్ పై ఎన్ని ఆరోపణలు వచ్చినప్పటికీ వారిని ఇక్కడ నుండి వెళ్లకుండా కొంతమంది అధికార పార్టీ పెద్దలు కాపాడుతున్నారన్నారు. డిప్యూటీ కమిషనర్ కు ప్రజల సమస్యల కన్నా తన లావాపేక్షపై మక్కువ చూపుతున్నారు. వర్షాకాలం వచ్చినప్పటికి నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అలీ సరైన ప్రణాళిక లేని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి, జనాభాని దృష్టిలో ఉంచుకొని డ్రైనేజ్ విస్తీర్ణ సైజు పెంచకుండా కొత్తగా రోడ్లు వేసి పన్నులు చెల్లించే ప్రజల ప్రజాధనాన్ని వృధా చేస్తున్న అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. అటుకెక్కిన పాలన వ్యవస్థ, నిద్రావస్థలో ఉన్న అధికారులు మేల్కొని సత్వరమే సరైన డ్రైనేజీ లైన్లను ఏర్పాటు చేసి పాత వాటిని పునరుద్ధరించి అవసరమైన చోట్ల కొత్త డ్రైనేజీ లైన్లను సైజు పెంచుతూ వేయాలని మురికి నీళ్లు రోడ్డుపై పారుతుండడంతో స్కూల్ పిల్లలు, అదేవిధంగా ఉద్యోగులు తీవ్ర అగచాట్లు పడుతూ పొంగిపొర్లుతున్న డ్రైనేజీనేల్లోనే ప్రయాణించాల్సిన దుస్థితిలో ప్రగతి నగర్ డివిజన్ పరిస్థితులు ఉన్నాయని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన డ్రైనేజీ వ్యవస్థను అందించాలని బిజెపి తరఫున డిమాండ్ చేశారు. రోడ్లపై మీరు పాడడంతో ఎంతోమంది వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ డివిజన్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, జిల్లా నాయకులు డాక్టర్ ఎంఆర్‌ఎస్ రాజు, రచ్చ చక్రధర్, మందపాటి శ్రీధర్ రెడ్డి ,డివిజన్ ప్రధాన కార్యదర్శి మదన్మోహన్ గౌడ్ ,ఉపాధ్యక్షులు శివ కుమార్ గుప్తా, నల్లమోతు నరేష్, సత్యనారాయణ ,కార్యదర్శులు శ్రీమతి లక్ష్మీ, వేణుమాధవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మోక్ష శ్రీరామ్, అరుణ చౌదరి ,మైనార్టీ మోర్చా నాయకులు భారతి జైన్, యువ నాయకులు దొడ్డ పవన్,సీనియర్ నాయకులు వైయస్ చౌదరి, సిరి కంది శ్రీనివాస్గూప సత్యనారాయణ, ఆనందోబ్రహ్మ, శుభదీర్, సోషల్ మీడియా కన్వీనర్ నల్లమల వెంకట్ స్థానికులు కృష్ణ ,కమల్ విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# ప్రజలు ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలి : కోలన్ హనుమంత్ రెడ్డి

**కైసర్ నగర్ లో ఇంటింటికి ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ**

తెలుగు జ్యోతి న్యూస్ కైసర్ నగర్: జూన్ 25





కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మహాదేవపురం డివిజన్ కైసర్‌నగర్ బస్తీలో గురువారం బి ఎల్ ఓ (బూత్ లెవల్ ఆఫీసర్)ల ఆధ్వర్యంలో ప్రత్యేక ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఎస్ ఐ ఆర్ . (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఫారాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఓటరు జాబితాల సవరణ, కొత్త ఓటర్ల నమోదు, వివరాల మార్పులు, చిరునామా సవరణలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంజీవ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ కావాలంటే సరైన ఓటరు నమోదు ఎంతో అవసరమని పేర్కొన్నారు. బి ఎల్ ఓ అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందించారు. స్థానిక నాయకుడు సయ్యద్ షఫీ ఆమర్, ఫరీన్ ఖాన్, అజీమ్ తదితరులు మాట్లాడుతూ బస్తీ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ ఓటరు వివరాలను నవీకరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బి ఎల్ ఓ అధికారులు మరియు బస్తీ పెద్దలు పాల్గొన్నారు. ప్రజలు కూడా ఉత్సాహంగా స్పందించి ఫారాలను స్వీకరించి అవసరమైన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాల ప్రక్షాళనకు సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## శేరిలింగంపల్లిలో ఓటర్ల జాబితా సవరణ ప్రారంభం ఇంటింటి సర్వేకు శ్రీకారం



**బిఎల్ఓలతో కలిసి బీఆర్ఎస్ నేత గుర్ల తిరుమలేష్ పర్యటన**
**జూలై 24 వరకు సర్వే**

తెలుగుజ్యోతి హైదరాబాద్, జూన్ 25:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గురువారం శేరిలింగంపల్లిలో అధికారికంగా ప్రారంభమైంది.

ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గుల్మోహర్ పార్క్, నేతాజీ నగర్, డాక్టర్స్ కాలనీ ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు) మరియు స్థానిక బీఆర్ఎస్ నాయకుడు గుర్ల తిరుమలేష్ సమక్షంలో గుల్మోహర్ పార్క్ లైబ్రరీలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించడం, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం, మృతులు, వలస వెళ్లిన వారు, డూప్లికేట్ పేర్లను తొలగించడం వంటి చర్యలను చేపట్టనున్నారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న ఈ సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని గుర్ల తిరుమలేష్ పేర్కొన్నారు. బిఎల్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలను వినిపించగా, వాటి పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని, ఏవైనా సవరణలు అవసరమైతే సంబంధిత బిఎల్ఓలను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ జూలై 24 వరకు కొనసాగనుండగా, అనంతరం డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల చేసి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి అక్టోబర్ 1న తుది జాబితాను ప్రకటించనున్నారు.

## (1)గడిగే అశ్విని -- శ్రీకాంత్ గౌడ్,(2)నవ్యశ్రీ -- నరేష్ గౌడ్ నూతన వధూవరులను మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 25

తలకొండపల్లి మండలంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో చేగూర్ గ్రామానికి చెందిన గడిగే అశ్విని -- శ్రీకాంత్ గౌడ్ వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి కేశంపేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్, చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వై రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, నూతన దంపతులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చేగూర్ గ్రామ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్, బండోనిగూడ గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మా పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలోని వినాయక గార్డెన్స్‌లో జరిగిన నవ్యశ్రీ -- నరేష్ గౌడ్ వివాహ వేడుకకు కూడా వై రవీందర్ యాదవ్, మామిళ్ల విఠల్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో వార్డు సభ్యులు పబ్బే శేఖర్, బుచ్చయ్య, ఎస్. శేఖర్ గౌడ్, జంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుగుడం రవి, రమేష్, వడ్డే శ్రీనివాస్, గోస్తి రవి, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెనిజులాలో భూకంప విలయం..

వరుస భూకంపాల ధాటికి వెనిజులాలో ఇప్పటి వరకు 164 మంది చనిపోయినట్లు గుర్తించారు. మరో 971 మంది తీవ్రంగా గాయపడ్డారు. భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గత వందేళ్లలో ఆ దేశాన్ని తాకిన అత్యంత శక్తిమంతమైన భూకంపాల్లో ఇవి ఒకటిగా నమోదయ్యాయి. రాజధాని కారకాస్‌తో పాటు పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సంభవించింది. ముఖ్యంగా లా గ్వైరా ప్రాంతం అత్యంత ప్రభావితమైంది. డజన్ల కొద్దీ భవనాలు నేలమట్టమవగా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాయి. రాష్ట్ర టెలివిజన్ ప్రసారం చేసిన దృశ్యాల్లో శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురు చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన ఘటన కనిపించింది. భూకంపాల సమయంలో కారకాస్‌లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. పలుచోట్ల విద్యుత్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా నష్టం వాటిల్లడంతో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మెట్రో సేవలను నిలిపివేయగా, పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అమెరికా భూకంప పరిశోధనా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం మొదటి భూకంపం కారకాస్‌కు పశ్చిమాన ఉన్న మోరాన్ సమీపంలో సంభవించగా, కేవలం నిమిషం వ్యవధిలోనే మరో భారీ భూకంపం నమోదైంది. ఈ ప్రకంపనలు బ్రెజిల్, కొలంబియా వరకు అనిపించాయి.

# మూడు రాష్ట్రాల రైతులకు కొత్త ఆశ

-మొదటిపేజీ తరువాయి

పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోతే అవి నేరుగా వల్ల సముద్రంలో కలుస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తుంగభద్ర జలాల సమస్యకు పరిష్కారం చూపాలనే ముగ్గురు సీఎంలు ఇక్కడ కలుసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం చర్చలు కొలిక్కి వచ్చాయని, కేంద్రమంత్రి సీఆర్? పాటిల్? పరిష్కారం చూపుతారని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజోలి బండ డైవర్షన్ స్కీం ద్వారా రావాల్సిన 15.9 టీఎంసీల్లో ఐదారు టీఎంసీలే వస్తున్నాయన్న ఆయన దాదాపు పది టీఎంసీల నీళ్లు తెలంగాణకు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేస్తాం**

తుంగభద్రలో మట్టి పేరుకుపోవడం, నీటి తరలింపు వంటి సమస్యలకు పరిష్కారం చూపాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సూచనతో సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రోజును చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబోతున్నారని, తుంగభద్ర ఒడ్డున చర్చలు చరిత్రలో గొప్ప నిర్ణయంగా మారబోతున్నాయని అన్నారు. ఈ నిర్ణయం అంతర్రాష్ట్ర జల వివాదాలకు పరిష్కారం చూపుతుందని విశ్వసిస్తున్నామని చెప్పారు. "3 రాష్ట్రాల ప్రతినిధులం ఏది ఏమైనా సరే ఈ సమస్యకు పరిష్కారం చూపించాలి. ఈరోజు బళ్లారి వేదిక కావాలి. ఈ తుంగభద్ర డ్యామ్? నది ఒడ్డున శాశ్వతంగా సమస్యకు పరిష్కారం చూపించాలని, ఈరోజు ఒక ఆలోచన, పట్టుదలతో మేం ఇక్కడికి వచ్చాం. మా చర్చలు ఓ కొలిక్కి వచ్చాయి. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం, సీఆర్? పాటిల్? ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తారని మేము సంపూర్ణంగా విశ్వసిస్తున్నాం. ఈ రోజు తుంగభద్ర నది ఒడ్డున జరుగుతున్న చర్చలు చరిత్రలో గొప్ప నిర్ణయంగా మారబోతున్నాయి. ఈ నిర్ణయం తప్పకుండా కృష్ణ, తుంగభద్ర, గోదావరి నది జలాల్లో అంతర్రాష్ట్ర జల



వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందని మేం సంపూర్ణంగా విశ్వసిస్తున్నాం" – రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎం

**15 టీఎంసీలు ఉంటే నాలుగైదే**

అంతరాష్ట్ర జలవివాదాలు, సమస్యలకు కేంద్రమంత్రి పరిష్కారం చూపుతారని విశ్వసిస్తున్నామన్న ఆయన కేంద్ర జల్?శక్తిశాఖ మంత్రి సీఆర్? పాటిల్ మృదుస్వభావి అని అన్నారు. రాజోలిబండకు కేటాయించిన 15 టీఎంసీల్లో తెలంగాణ నాలుగైదు టీఎంసీలే వాడుకుంటోందని రాజోలిబండ సమస్యను సీఆర్ పాటిల్, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మనందరి కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు ఏపీ సీఎం చంద్రబాబని, దేశంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నేత అని కొనియాడారు.

**20వ గేటును ప్రారంభించిన సీఎం**

అంతకుముందు కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్లను మూడు రాష్ట్రాల సీఎంలు డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి, చంద్రబాబు, కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కలిసి ప్రారంభించారు. తుంగభద్ర ప్రాజెక్టు 20వ గేటును సీఎం రేవంత్ రెడ్డి, 18వ గేటును కర్ణాటక సీఎం డీకే శివకుమార్, 19వ గేటును ఏపీ సీఎం చంద్రబాబు, 17వ గేటును కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ప్రారంభించారు.

తుంగభద్ర ప్రాజెక్టు గేట్ల ప్రారంభోత్సవం జరగడానికి ముందు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కలుసుకున్నారు. హోస్పేట్‌లోని ఐఆర్?బీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్? రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కలవరం

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఉదాసీన వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది. ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై సీరియస్ నెస్ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన హెచ్చరికలు ఇందుకు అద్దం పడుతున్నాయి. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ విషయంలో ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదన్న నివేదికలు కాంగ్రెస్ నాయకత్వాన్ని కలవరానికి గురి చేస్తున్నాయి. ఈ విషయంలో బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒకింత ముందంజలో ఉన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జులు మాత్రం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అందుకే రేవంత్ రెడ్డి ఉదాసీన వైఖరిని వీడకుంటే నియోజకవర్గాల్లో మరొక నేతను పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ అంటే రాజకీయ పార్టీల్లో గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఓటర్లను పెద్ద ఎత్తున తొలగించడం వల్లనే అక్కడ టీఎంసీ, డీఎంకేలు ఓటమి పాలయినట్లు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ పదే పదే చెబుతున్నప్పటికీ తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో మాత్రం మొద్దు నిద్ర వదల్లేదన్నది వాస్తవం. తన నియోజకవర్గంలో తామే కింగ్ ల మని భావిస్తున్నారు తప్పించి, ఓట్లను తొలగిస్తే రానున్న ఎన్నికల్లో గెలవలేమన్న వాస్తవాన్ని గ్రహించలేకపోతున్నారని రేవంత్ రెడ్డి సయితం ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. బూత్ లెవెల్ కమిటీలతో... మరొకవైపు బూత్ లెవెల్ కమిటీ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ లో ఏదైనా ఓట్లు తొలగిస్తే అభ్యంతరాలను తెలియజేసేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ పనిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు హరీశ్ రావులు జిల్లాల్లో పర్యటిస్తూ నేతలతో సమావేశమవుతూ ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై వారిని అలెర్ట్ చేస్తున్నారు. కాంగ్రెస్ లో మాత్రం అధికారంలో ఉండి కూడా తమ నియోజకవర్గంలో ఓట్లను కాపాడుకునేందుకు ఏమాత్రం ప్రయత్నించకపోవడం వల్లనే రేవంత్ రెడ్డి సీరియస్ అయినట్లు సమాచారం. ఇలాగే వ్యవహరిస్తే వచ్చే ఎన్నికలలో టిక్కెట్ ఉండదని కూడా హెచ్చరించి రేవంత్ ఎమ్మెల్యేలకు ఫుల్లు వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన శాఖపై సంతృప్తి కరంగా లేరని తెలుస్తోంది. ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆర్థిక శాఖ మరింత చికాకు



తెస్తుందని మల్లు భట్టి విక్రమార్క అభిప్రాయపడుతున్నారని తెలిసింది. సంక్షేమ పథకాలకు నిధులను కేటాయించడంతో పాటు వివిధ శాఖలకు చెందిన పెండింగ్ బకాయిలను విడుదల చేయడం తనకు తలనొప్పిగా మారిందని మల్లు భట్టి విక్రమార్క తన సన్నిహితుల వద్ద వాపోతున్నట్లు సమాచారం. గత ప్రభుత్వం చేసిన అప్పులతో పాటు ప్రస్తుతం తాము వడ్డీలు చెల్లించడంతో పాటు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కేటాయింపు కష్టంగా మారిందని మల్లు భట్టి విక్రమార్క భావిస్తున్నారు. సంక్షేమ పథకాలకు కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తున్నప్పటికీ ఇంకా అప్పులు తేవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆవేదన చెందుతున్నారు. ఉద్యోగుల జీతాలతో పాటు వారికి అందాల్సిన ప్రయోజనాలను అందించడంతో తాను విఫలమవుతానన్న భయం మల్లు భట్టి విక్రమార్క లో మొదలయిందని ఆయన సన్నిహితులు కూడా అంటున్నారు. బడ్జెట్ లో కేటాయించిన నిధులను సర్దుబాటు చేయాలన్నా తలప్రాణం తోకకు వచ్చినట్లవుతుందని మల్లు భట్టి విక్రమార్క అంటున్నారని తెలిసింది. ఏదో ఒక కొత్త సమస్య రావడం, దానికి నిధులతో ముడిపడి ఉండటంతో తనకు ఈ శాఖ భారంగా మారిందని మల్లు భట్టి విక్రమార్క భావిస్తున్నారు. నెల మొదటి వారం వచ్చిదంటే చాలు భయం వేస్తుందని ఆయన ఆందోళన చెందుతున్నారు. దీంతో పాటు వివిధ సంఘాలతో వరసగా తానే సమావేశాలను ఏర్పాటు చేసి నిధుల సర్దుబాటు చేయడానికి వారిని బుజ్జగించాల్సి వస్తుందని, నిధులు సకాలంలో విడుదల చేయకపోతే మాట తప్పిన వారమవుతామని మల్లు భట్టి విక్రమార్క ఆవేదన చెందుతున్నారు. ఖజానా బోసి పోయి ఉండటం, ప్రతి నెలా అప్పులు తేవడం తనకు సమస్యగా మారిందని, వీలయినంత వరకూ త్వరలోనే ఈ శాఖను వదిలించుకోవాలన్న భావనలో మల్లు భట్టి విక్రమార్క ఉన్నట్లు చెబుతున్నారు. పేరుకు ఆర్థిక శాఖ అయినప్పటికీ ఈ శాఖ మంత్రిగా తనకు సంతృప్తి కరంగా లేదని, మరొక శాఖ అయితే తన పనితీరుతో మెప్పించే పనిని చేసేవాడినని మల్లు భట్టి విక్రమార్క తన మిత్రుల వద్ద వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. మొత్తం మీద మల్లు భట్టి విక్రమార్క పట్టువదలని విక్రమార్కుడిలా ఆర్థిక గండం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రులు కితాబు ఇస్తుండటం గమనార్హం.

# దారుస్సాలామ్‌కి ఏమైంది..

**హైదరాబాద్ :** దారుస్సలామ్.. హైదరాబాద్‌లో ఈ పేరు తెలియనివారు ఉండరు. ఎంఐఎం పార్టీ కేంద్రకార్యాలయమే దారుస్సలామ్. ఒకప్పుడు .. ఈ కార్యాలయం వచ్చిపోయే వారితోనే కాదు.. పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిండుగా కిక్కిరిసి ఉండేది. తమ సమస్యలు చెప్పుకొనే వారు కూడా పెద్ద ఎత్తున తరలి వచ్చే వారు. పార్టీ చీఫ్.. అసదుద్దీన్ ఓవైసీ ఉన్నా.. లేకపోయినా.. పార్టీ కార్యాలయం మాత్రం నిండుగా కనిపించేది. ముఖ్యంగా యువత ఎక్కువగా ఇక్కడ తిష్ఠవేసు కుని పార్టీ కోసం పనిచేసిన పరిస్థితి కూడా ఉండేది. కానీ.. గత రెండు మాసాలుగా దారుస్సలామ్ బోసిపోయిన పరిస్థితిని నెలకొంది. వచ్చేవారు లేరు. వచ్చినా.. ఇక్కడ సమాధా నం ఇచ్చేవారుకూడా లేకుండా పోయారన్న వాదన వినిపిస్తోంది. హైదరాబాద్ ఎంపీగా అసదుద్దీన్ ప్రాతినిధ్యం వహిస్తున్నా.. జాతీయ రాజకీయాలపై ఆయన ఎక్కువగా దృష్టి పెట్టారు. యూపీ సహా.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఎంఐఎం జాడలు కనిపిస్తూనే ఉన్నాయి. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లోనూ ఎంఐఎం పోటీ చేసింది. గతంలో బీహార్‌లోనూ పార్టీ పోటీ ఇచ్చింది. దీంతో అసదుద్దీన్.. జాతీయ రాజకీయాలపైనే ఎక్కువగా దృష్టి పెట్టారని తెలుస్తోంది. ఇక, ఆయన సోదరుడు, ఎమ్మెల్యే అక్బరు ద్దీన్ .. కేవలం అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పుడే కనిపిస్తున్నారని సమాచారం. ఎక్కువ భాగం.. విదేశాల్లోనే ఉంటున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. దీంతో పార్టీకార్యాలయంలో కార్యక్రమాలు మందగించాయి. అదేసమయంలో వచ్చిపోయే వారి సంఖ్య కూడా తగ్గిపోయింది. ఇదిలావుంటే.. హైదరాబాద్ పాతబస్తీ రాజకీయాల్లో ఎంఐఎం పార్టీకి ఏళ్ల తరబడి తిరుగులేదన్న వాదన తెలిసిందే అంతేకాదు.. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ఓవైసీ కుటుంబానికి చెందిన నాల్గవ తరం వారసుడు అక్బరుద్దీన్ ఓవైసీ కుమారుడు నూరుద్దీన్ ఓవైసీ రాజకీయ రంగప్రవేశం చేస్తారన్న ప్రచారం కూడా ఉంది. కానీ, ఆ జాడ కూడా ఎక్కడా కనిపించడం లేదు. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ ఇదే పాత బస్తీకి చెందిన మరో పార్టీకి అండగా ఉంటున్నదన్న సమాచంర హల్చల్ చేస్తోంది. దీంతో ఎంఐఎం ప్రభ తగ్గుతోందా? అనేది చర్చకు దారితీసింది. ఇక, జాతీయస్థాయిలో దృష్టి పెట్టినా.. ఎంఐఎంకు అనుకున్నంత మైలేజీ లేకుండా పోయిందన్న వాదన వినిపిస్తోంది. ఇలా.. స్థానికంగా దృష్టి పెట్టకపోవడం, ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్ననేపథ్యంలో దారుస్సలామ్‌లో జనాల తాకిడి తగ్గిపోగా.. పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అంటున్నారు పరిశీలకులు. దీనిని సరిచేసుకుంటారా? లేక... ఇంతే అని వదిలేస్తారో చూడాలి.

## నేను గుంపు మేస్త్రీనే ఈ గుంపంతా నాదే

-మొదటిపేజీ తరువాయి

ప్రమాద బీమా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**ప్రతి ఉద్యోగికి రూ.కోటి బీమా సదుపాయం**

ఉద్యోగులకు ప్రమాద బీమాను మొదట సింగరేణిలో ప్రారంభించామని, సింగరేణిలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఇప్పటికే రూ.కోటి చొప్పున చెక్కులు అందజేశామని సీఎం గుర్తు చేశారు. పోయిన ప్రాణాన్ని తెచ్చివ్వలేము కానీ ఆర్థికంగా ఆదుకుని బాసటగా నిలవాలని తెలిపారు. సంస్థ లేదా ప్రభుత్వం కోసం కష్టపడిన వారికి అండగా ఉండాల్సిన బాధ్యత యజమానిపై ఉందని స్పష్టం చేశారు. సింగరేణిలాగే రాష్ట్రంలో ప్రతి ఉద్యోగికి రూ.కోటి బీమా సదుపాయం కల్పించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కోరానని పేర్కొన్నారు.

**రేవంతన్న అని పిలిపించుకోవటమే ఇష్టం**

తాను గుంపుమేస్త్రీనేనని, అలా చాలామంది తనను అవహేళన చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందరూ హేళన చేసినా, బాధపడనని, ఈ గుంపంతా తనదేనని తేల్చి చెప్పారు. తన గుంపులో ఉన్నవారంతా చక్కగా తన పనిచేస్తుంటారని కొనియాడారు. కొందరు తాము దొరలమని, గడీలు ఉన్నాయని గొప్పలు చెప్పుకుంటారని ఎద్దేవా చేశారు. తనకు మాత్రం రేవంతన్న అని పిలిపించుకోవటమే ఇష్టమని స్పష్టం చేశారు. ఇష్టం, ప్రేమ ఉంటేనే సీఎంను కూడా అన్నా అని పిలుస్తారని తెలిపారు.

**ఫస్టు తారీఖున జీతాలు ఇస్తున్నాం**

ఐదేళ్లకోసారి పాలకులు మారినా ప్రభుత్వ ఉద్యోగులు మారరని అన్నారు. గతంలో పదేళ్లపాటు ఉద్యోగులకు 10 తారీఖులోపు జీతం వచ్చేది కాదని, గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలను కూడా వాయిదాలుగా ఇచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వం, ప్రజల కోసం కష్టపడేవారికి సకాలంలో జీతాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని, ఆర్థికంగా ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా ఫస్టు తారీఖున జీతాలు ఇస్తున్నామని తెలిపారు. తాము అధికారంలోకి రాగానే నెలకు రూ.వెయ్యి కోట్ల చొప్పున బెనిఫిట్స్ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెల్లడించారు.

## కాంగ్రెస్ పాలనలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు, ఇతర హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. "రైతులకు రూ.2 లక్షల ఏకకాల రుణమాఫీ అని చెప్పి సగం మందికే చేశారు. రైతు భరోసా, విద్యార్థులకు విద్యా భరోసా కార్డ్‌లు అడ్రస్ లేవు. నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, ఉద్యోగాల కల్పన అని చెప్పి నమ్మించి నట్టేట ముంచారు" అని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనపై జనం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని... అటు కరెంట్ కోతలు, ఇటు సాగునీటి ఇబ్బందులు చూసి మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు.

## మీరు ఇవ్వరు.. విద్యార్థుల నుంచి వసూలు చేసుకోనివ్వరా

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ఇచ్చిన జీవోపై వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రైవేట్ కళాశాలలు వేసిన పిటిషన్లపై హైకోర్టు ఇవాళ కూడా విచారణ జరిపింది. బకాయిలు రాకపోతే కళాశాలలు ఎలా నడుపుతారని ధర్మాసనం ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. మీరు బకాయిలు చెల్లించరు, విద్యార్థుల నుంచి వసూలు చేసుకోనివ్వరా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారు? బకాయిలు ఎందుకు విడుదల చేయలేదు? పెండింగ్ బకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారని ప్రశ్నల వర్షం కురిపించింది. ఆగస్టు 15లోపు ఫీజు బాకాయిలన్నీ క్లియర్ అవుతాయని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు విన్నవించారు. అయితే ఆగస్టు 15నే పిటిషన్లు విత్‌డ్రా చేసుకుంటామని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు సమాధానమిచ్చాయి.

**మధ్యలో మేం నలిగిపోతున్నాం**

ఇదే విషయంలో విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వం, యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని, వారి తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. ఈ బకాయిల ద్వారా విద్యార్థులు నష్టపోకుండా చూడాలని ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆదేశాలు ఈ ఏడాది చేరిన విద్యార్థులకే వర్తించేలా చూడాలని కూడా విన్నవించారు. వాదనలు విన్న ధర్మాసనం, జీవో 9లోని కొన్ని నిబంధనలపై వచ్చే మంగళవారం వరకు స్టే విధించింది. తదుపరి విచారణను అదే రోజుకు వాయిదా వేసింది.

## మొక్కజొన్న రికార్డ్ ధర....

**వరంగల్ :** వరంగల్‌లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం మొక్కజొన్న పంటకు రికార్డు స్థాయిలో క్వింటాకు రూ.2310 ధర లభించింది. ప్రభుత్వ మద్దతు ధర రూ.2400 కు సమానంగా ప్రైవేటు వ్యాపారులు ఈ స్థాయిలో ధర పలకడం ఇదే తొలిసారి అని మార్కెట్ అధికారులు తెలిపారు. పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామానికి చెందిన రైతు మామిండ్ల దేవేందర్ తన రెండెకరాల్లో పండించిన 72 క్వింటాళ్ల మొక్కజొన్నను ఈ ధరకు విక్రయించి భారీ లాభాలు గడించారు. ప్రభుత్వ మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో కొనుగోళ్ల జాప్యం కారణంగా పంటను ఇంట్లోనే నిల్వ ఉంచిన రైతుకు.. ఓపెన్ మార్కెట్లో ఈ ఊహించని భారీ ధర లభించడంతో హర్షం వ్యక్తమవుతోంది.ఆసియాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్లలో ఒకటిగా పేరుగాంచిన వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో సరికొత్త రికార్డు నమోదైంది. మంగళవారం జరిగిన పంట కొనుగోళ్లలో మొక్కజొన్న పంటకు మార్కెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అత్యధిక ధర లభించింది. ప్రైవేటు వ్యాపారులు పోటీ పడి మరీ క్వింటా మొక్కజొన్నకు గరిష్ఠంగా రూ.2,310 ధర చెల్లించి కొనుగోలు చేశారు. ఓపెన్ మార్కెట్లో ఇంత భారీ మొత్తంలో ధర పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సాధారణంగా వచ్చే ధరల కంటే ఇది చాలా ఎక్కువ కావడం విశేషం.జిల్లాలోని పర్వతగిరి మండలం చింతనెక్కొండ గ్రామానికి చెందిన రైతు మామిండ్ల దేవేందర్‌కు ఈ రికార్డు ధర దక్కింది. ఆయన తనకున్న రెండెకరాల భూమిలో రూ.50 వేల పెట్టుబడితో మొక్కజొన్న సాగు చేశారు. వాతావరణం అనుకూలించడంతో పాటు సరైన యాజమాన్య పద్ధతులు పాటించడంతో రైతుకు ఎకరాకు ఆశించిన దానికంటే మంచి దిగుబడి వచ్చింది. మొత్తం రెండెకరాల నుంచి 72 క్వింటాళ్ల మొక్కజొన్న దిగుబడి సాధించారు. ఈ పంట సరుకును మంగళవారం ఎనుమాముల మార్కెట్‌కు తీసుకురాగా.. అక్కడి ప్రైవేటు వ్యాపారులు నాణ్యతను పరిశీలించి క్వింటాకు రూ.2,310 చొప్పున మొత్తం పంటను కొనుగోలు చేశారు. పెట్టుబడితో పోలిస్తే రైతు దేవేందర్‌కు ఊహించని రీతిలో భారీ లాభం చేకూరింది.నిజానికి, ప్రభుత్వం ప్రకటించిన మొక్కజొన్న మద్దతు ధర క్వింటాకు రూ.2,400 గా ఉంది. అయితే ప్రభుత్వ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసిన అధికారిక కొనుగోలు కేంద్రాల్లో సరుకు సేకరణ ప్రక్రియ తీవ్ర జాప్యంగా సాగుతోంది. టెక్నికల్ సమస్యలు, ఇతర కారణాల వల్ల కొనుగోళ్లు ఆలస్యం అవుతుండటంతో రైతు దేవేందర్ ఇంతకాలం తన పంటను ఇంట్లోనే నిల్వ చేసుకున్నారు. మార్కెట్లో డిమాండ్ పెరిగే వరకు వేచి చూశారు. ప్రభుత్వ కేంద్రాల ఆలస్యం కారణంగానే తాను పంటను ఇంట్లో దాచుకోవాల్సి వచ్చిందని,..కానీ ఇప్పుడు ఓపెన్ మార్కెట్లోనే మద్దతు ధరకు కేవలం 90 రూపాయల తక్కువతో మంచి ధర రావడం చాలా సంతోషంగా ఉందని సదరు రైతు వెల్లడించారు.ప్రభుత్వ మద్దతు ధర రూ.2400 కు అత్యంత సమీపంగా ప్రైవేటు వ్యాపారులు రూ.2,310 లు వెచ్చించి మొక్కజొన్నను కొనుగోలు చేయడం ఇదే తొలిసారని ఎనుమాముల మార్కెట్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. సాధారణంగా మార్కెట్ సీజన్ ప్రారంభంలో వ్యాపారులు తక్కువ ధరలకే కొనుగోలు చేస్తుంటారని కానీ ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, నాణ్యమైన దిగుబడి కారణంగానే ఈ రికార్డు ధర సాధ్యమైందని వివరించారు. రాబోయే రోజుల్లో మిగిలిన రైతులకు కూడా ఇదే తరహాలో




## నిజ జీవిత కథతో 'ఇట్స్ లైఫ్ బ్రో'.. ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన హీరో నితిన్!

కేఎం అలియాస్ కృష్ణమోహన్, పూజా సుందర్ శెట్టి జంటగా నటిస్తున్న కొత్త చిత్రం 'ఇట్స్ లైఫ్ బ్రో' ఫస్ట్ లుక్ విడుదలైంది. ప్రామిసింగ్ హీరో నితిన్ ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కేఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కృష్ణ మోహన్ సల్లగుండ్ల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సోమశేఖర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వైవిధ్యమైన కథ, కథనాలతో ఎమోషనల్ లవ్‌స్టోరీగా ఈ చిత్రం రూపొందుతోందని దర్శకుడు తెలిపారు. నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ భావోద్వేగ ప్రేమకథ అందరి హృదయాలకు హత్తుకునే విధంగా ఉంటుందని, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉందని ఆయన అన్నారు. ఈ చిత్రంలో కృష్ణమోహన్, పూజా సుందర్ శెట్టితో పాటు రాజీవ్ కనకాల, చమ్మక్ చంద్ర, అంబటి శ్రీనివాస్, దేవి ప్రసాద్, కిరీటి, త్రిశూల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే ఇ.రాజయ్య అందించగా, చైతన్య సినిమాటోగ్రఫీ, సాహిత్య సాగర్ సంగీతం, సత్య గిద్దుటూరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది.

## డెడ్లీ డాక్టర్‌గా రజనీకాంత్.. 'ధర్మన్' టైటిల్ మేకింగ్ వీడియో విడుదల

అగ్ర కథానాయకుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ తన 173వ సినిమాతో మరోసారి అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. 'ధర్మన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తలైవా 'ది డెడ్లీ డాక్టర్' అవతారంలో కనిపించనున్నారు. న్యాయాన్ని గెలిపించే ఓ వైద్యుడిగా రజనీకాంత్ పాత్ర చాలా వైవిధ్యంగా, పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు తెలుస్తోంది. 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా, ఉలగనాయగన్ కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రజనీ, కమల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత సినిమా రావడం విశేషం. ఈ చిత్రంలో సిమ్రన్, రాశీ ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా చిత్రబృందం 'ది ఓజీ స్వాగ్' అనే క్యాప్షన్‌తో టైటిల్ పోస్టర్ మేకింగ్ వీడియోను విడుదల చేసింది. ఆ వీడియోలో రజనీకాంత్ స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి అభిమానులను ఫిదా చేస్తున్నాయి. డాక్టర్ కోట్‌లో స్టెతస్కోప్‌తో, సీరియస్ లుక్‌లో తలైవా లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. న్యాయం కోసం ఏ స్థాయికైనా వెళ్లే డాక్టర్‌గా రజనీకాంత్ ఈ సినిమాలో కనిపిస్తారని టాక్. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న 'ధర్మన్' త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. రజనీ మార్క్ యాక్షన్, డైలాగ్స్, ఎమోషన్‌తో పాటు సామాజిక అంశాలను టచ్ చేసే కథతో ఈ సినిమా రూపొందుతోందని తెలుస్తోంది.







## ఓటీటీ నుంచి థియేటర్లలోకి.. 'మిర్జాపూర్ ది మూవీ' టీజర్ విడుదల!


అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై రచ్చ చేయడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

## ఓటీటీలోకి వచ్చేసిన 'అవతార్ 3'.. తెలుగులోనూ స్ట్రీమింగ్!




హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన విజువల్ వండర్ "అవతార్: ఫైర్ అండ్ యాష్" (అవతార్ 3) ఎట్టకేలకు ఓటీటీ లోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోహాట్‌స్టార్ వేదికగా ఈ విజువల్ వండర్ బుధవారం సాయంత్రం నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రేక్షకులు వీక్షించవచ్చు. 'అవతార్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో భాగంలో దర్శకుడు జేమ్స్ కామెరాన్ సరికొత్త ప్రపంచాన్ని చూపించారు. మొదటి భాగంలో అడవులు, రెండో భాగంలో సముద్ర గర్భాన్ని అన్వేషించిన ఆయన.. ఈ 'ఫైర్ అండ్ యాష్'లో 'యాష్ పీపుల్' (బూడిద తెగ) అనే క్రూరమైన స్వభావం గల సరికొత్త నావి క్లాన్‌ను పరిచయం చేశారు.




## రూ.500 కోట్ల క్లబ్‌కు 'పెద్ది' దూరం..

### 'దేవర' రికార్డును అందుకోలేకపోయిన రామ్ చరణ్ సినిమా

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లను నమోదు చేసి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచింది. అయితే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన రూ.500 కోట్ల గ్రాస్ మార్క్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలే అవకాశం కనిపిస్తోంది. 'పెద్ది' విడుదలకు ముందే సోషల్ మీడియాలో రామ్ చరణ్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య రికార్డుల చర్చ జోరుగా సాగింది. ముఖ్యంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమా సాధించిన వసూళ్లను అధిగమించడమే మెగా అభిమానుల ప్రధాన లక్ష్యంగా మారింది. 'దేవర'కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడంతో, 'పెద్ది' మరింత భారీ విజయాన్ని అందుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే విడుదలైన తొలి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.135 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. మొదటి వారంలోనే సినిమా అద్భుతమైన కలెక్షన్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లో అతిపెద్ద సోలో హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ.450 కోట్ల మార్క్ దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, థియేట్రికల్ రన్ ముగింపు దశకు చేరుకోవడంతో రూ.500 కోట్ల క్లబ్‌లో చేరడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదురయ్యాయి. ముఖ్యంగా జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై సోషల్ మీడియాలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే చిత్రబృందం వెంటనే స్పందించి కొన్ని సన్నివేశాల్లో మార్పులు చేయడం, అదనపు సీన్లను జోడించడం ద్వారా ప్రేక్షకులకు మరింత చేరువైంది. 1990ల విజయనగరం నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో రవాణా సౌకర్యాలు లేని కొండ ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాడే 'పెద్ది' అనే పాత్రలో రామ్ చరణ్ కనిపించారు. కూలీగా, క్రికెటర్‌గా, రెజ్లర్‌గా మూడు విభిన్న కోణాల్లో కనిపించిన చరణ్ తన శారీరక మార్పులు, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భావోద్వేగ సన్నివేశాలు, క్రీడా నేపథ్యం, గ్రామీణ వాతావరణం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిన 'పెద్ది' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం జూలై 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా సినిమా అందుబాటులోకి రానుంది.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223